స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం

- పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న ఆయా గ్రామాల అధికారులు, నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్ : తిమ్మసానిపల్లిలో చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

దేవరకద్ర రూరల్ : చింతకుంటలో..

దేవరకద్ర : డీసీసీబ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

జడ్చర్ల : దేవునిగుట్టతండాలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న తండావాసులు

పాలమూరు : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌కే సింగ్

జడ్చర్లటౌన్ : ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

రాజాపూర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

పాలమూరు : పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 1 : ప్రతిఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చుదిద్దుకుందామని పలువురు నాయకులు, అధికారులు తదితరులు పేర్కొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంతోపాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ పురపాలిక శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో ఆయా వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లుతో వార్డు ప్రత్యేక అధికారులు, కళాశాలలు, పాఠశాలలో వీధుల గుండా ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ పట్టణంగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుదామని, ప్రతి వార్డుల్లో ప్రజలు చెత్తను తడి, పొడిగా వేరు చేసి పుర సిబ్బందికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. చెత్తరహితంగా పట్టణంగా మార్చాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పాలమూరు, అక్టోబర్ 1 : జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రిలో ఆదివారం 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ కల్నల్ ఎస్‌కే సింగ్ మేరిశెట్టి మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్, నో ప్లాస్టిక్ అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండర్ కల్నల్ సుదీప్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుభేదార్ మేజర్‌సింగ్, సుభేదార్ వీరెందర్‌సింగ్, బీహెచ్‌ఎం రాజేశ్, హెచ్‌ఏవీ మన్‌దీప్, రంజిత్‌సింగ్, రాకేశ్, ఎన్‌సీసీ అధికారులు రామకృష్ణ, రాజేశ్వరి, కరుణాకర్, శ్రీనివాసులు, రాజేశ్వర్‌రెడ్డి, బెటాలియన్ సిబ్బంది, వివిధ పాఠశాలల ఎస్‌డీ, ఎస్‌డబ్ల్యూ, ఐడీ,జేడబ్ల్యూలు పాల్గొన్నారు.

పాలమూరు విశ్వవిద్యాలయంలో..

స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో గాంధీ జయంతి పురస్కరించుకొని పీయూ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ ప్రధాన గేటు వద్ద ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్‌రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై పరిసరాల పరిశుభ్రం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి రెండు గంటలు వంద రోజులపాటు నీతో పాటు పదిమందిని కలుపుకుని స్వచ్ఛతా హీ సేవా నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రొగ్రాం ఆఫీసర్స్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ ప్రొగ్రామ్స్ ఆఫీసర్స్, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పిండి పవన్‌కుమార్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు రవికుమార్, డాక్టర్ అర్జున్‌కుమార్, గాలెన్న, జ్ఞానేశ్వర్, శివకుమార్‌సింగ్, ఈశ్వర్, డాక్టర్ చిన్నాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 1 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రజలతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఎంపీటీసీలు చీపుర్లు చేతపట్టుకుని వీధులను శుభ్రపరిచారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ ఉషారాణి, కార్యదర్శులు చంద్రశేఖర్, సంతోష్, ఉపసర్పంచ్ నర్సింహులు, నాయకులు కిషన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, వజీర్‌బాబు, యాకోబ్, బాలరాజు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, అక్టోబర్ 1 : మండల కేంద్రంలో ఆదివారం డీసీసీ బ్యాంకు, గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ హెడ్ ఆఫీస్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, దేవరకద్ర బ్రాంచి మేనేజర్ వెంకటరమణ చారి బ్యాంక్ పరిసరా ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా వార్డుల్లో పరిసరా ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా వార్డుల్లో ఉన్న చెత్తను తొలగించారు. కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సీఈవో శ్రీనివాసులు, అనీల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ రాందస్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సీతానాయక్, బీఆర్ఎస్ నాయకులు బాలరాజు, యుగేందర్‌రెడ్డి, నరేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవునిగుట్టతండాలో..

జడ్చర్ల, అక్టోబర్ 1 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్చర్ల మండలం దేవునిగుట్టతండాలో సర్పంచ్ రాములునాయక్, గొల్లపల్లిలో సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మాచారం రవీందర్‌రెడ్డి, కిష్టారం నర్సింహులు ఆధ్వర్యంలో గ్రామాల్లో గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరా ప్రాంతాలను శుభ్రం చేశారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో..

జడ్చర్లటౌన్, అక్టోబర్ 1 : ప్రతిఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చుదిద్దుకుందామని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌తో శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్తాచెదారాన్ని తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించాలన్నారు. అదేవిధంగా 12వ వార్డులో కౌన్సిలర్ రఘురాం గౌడ్, 22వ వార్డులో కౌన్సిలర్ శ్రీశైలమ్మ, 24వ వార్డులో కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, అక్టోబర్ 1 : గ్రామ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి అన్నారు. అదివారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి రోడ్లను ఉడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, మండల కోఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, నాయకులు నరహరి, సత్యయ్య, రమేశ్, దేవేందర్, మహిళలు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట దవాఖానలో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు

నవాబ్‌పేట, అక్టోబర్ 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖాన సిబ్బందితో కలిసి ఫోరం సభ్యులు దవాఖాన ఆవరణలో ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు గోపాల్‌గౌడ్, యాదయ్య యాదవ్, వెంకటేశ్వరప్ప, విజయ్‌కుమార్, శివస్వామి, వేణునాథం, పండరీనాథ్ పాల్గొన్నారు.

రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 1 : పాలమూర్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో బండమీదిపల్లి బాలుర వసతి గృహం ఆవరణలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, రాజేంద్రరెడ్డి, వెంకట్రాంరెడ్డి, రాఘవారెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, అక్టోబర్ 1 : స్వచ్ఛత గ్రామాలకు ప్రతిఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని వీధుల్లో చెత్తను తొలగించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం

నవాబ్‌పేట, అక్టోబర్ 1 : మండలంలోని లింగంపల్లి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువకులు వినాయకుడికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శీనయ్య, ఉప సర్పంచ్ పద్మనాభరెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కౌకుంట్ల మండలంలో..

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), అక్టోబర్ 1 : కౌకుంట్ల మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి నిమజ్జనాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటల నృత్యాలు, కోలాటాలు, పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి సమీప చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్‌ఎంపీపీ సుజాత, సర్పంచ్ స్వప్న పాల్గొన్నారు.

నవాబ్‌పేట : నృత్యం చేస్తున్న యువకులు

కౌకుంట్లలో కోలాటం వేస్తున్న మహిళలు